బొంబాయి నగరం...

సంతోష్ సదన్‌లోని సి—23 ఫ్లాటు... అది రాత్రి సమయం...

లోపలి గదిలో బెడ్ మీద ఒక యువతి, ఒక వ్యక్తి కాగిలిలో నలిగిపోతున్నది. పరవశంతో ఆమె కన్నులు అరమోడ్పులవుతున్నాయి. అతడి పెదవులు ఆమె ఫాల భాగం నుండి అణువణువును స్పృశిస్తూ నాసిక మీదగా కిందుగా దిగి, తేనెలూరే పెదవుల వద్ద ఆగిపోయాయి. మృదువుగా తన పెదవులతో ఆమె నాలుకను చప్పరించాడు. తీయగా మూలిగిందామె. అతడి చేతులు అప్రయత్నంగా ఆమె యవ్వన గిరులమీద పడ్డాయి. పైట తొలగించి జాకెట్ బటన్స్ ఒక్కటొక్కటే ఊడతీయటం మొదలు పెట్టాడు. ఒక్కసారి ఉలిక్కిపడిందామె.



"ప్లీజ్!... ఒట్టలిప్పొద్దు. మా ఆయన వచ్చేస్తుంది"... అంది గాభరాగా.

"వాడో తాగుబోతు వెధవ... ఏ సారా కొట్టు దగ్గరో పడుంటాడు..." వసవస జాకెట్ విప్పాడు. స్వేచ్ఛా వాయువుల్ని పీల్చుకోటానికి వెంటనే బయటకు వచ్చాయి పుష్టిగా ఉన్న ఆమె రొమ్ములు. "వావ్!... వీటి అందాన్నెప్పుడైనా చూశాడా నీ మొగుడు?" రొమ్ముల మధ్య తలదాచుకుంటూ అన్నాడతడు. బదులివ్వ ... ను ఎప్పుడో ... పోయిందామె. కిటికీ లోంచి ఇదంతా గమనిస్తున్నాడొక ఆగంతకుడు.

కోపంతో అతడి పిడికిళ్లు బిగుసుకున్నాయి.

"ఎంత నమ్మకద్రోహం?..."

లోపల వ్యక్తి ఆమె చీరను పైకి జరిపి ఆక్రమించుకున్నాడు. ఆమె అతడి వీపు మీద్దా చెయ్యి బిగించి ... గట్టిగా అదుముకుంది. వారి పరవశింపు లయబద్ధంగా ... సంగీతాన్ని ... పించింది. ఇక చూడలేక కిటికీ దగ్గర వ్యక్తి గిరుక్కున వెనుదిరిగిపోయ్యాడు.

• • • • •

*1969*, సెప్టెంబరు *2*వ తేదీ...

బాంద్రా స్టేషన్ దగ్గర చంద్రప్ప ఎవరి కొరకో ఎదురు చూస్తున్నాడు.

కొద్ది నిమిషాల తరువాత దూరం నుండి వస్తున్న ఒక వ్యక్తిని చూసి అతడి ముఖం వికసించింది. తరువాత ఇద్దరూ కలిసి టాక్సీలో 'ధరవి రోడ్'లోని జాస్మిన్ మిల్స్ దగ్గరకు వెళ్ళారు. చంద్రప్పను తీసుకొచ్చిన వ్యక్తికి అక్కడ ఒక సారా దుకాణం ఉంది. అక్కడి ఏర్పాట్లను చూడగానే చంద్రప్పకు ఎంతో ఆనందం కలిగింది. "చంద్రప్పా!... మనం తినటానికి మటన్ తెప్పించాను. నీకు కావలసినంత తాగు, తిను. మొహమాటపడకుండా బాగా ఎంజాయ్ చెయ్!..."

ఇద్దరూ గ్లాసుల్లో సారా పోసుకొని తాగటం మొదలు పెట్టారు. మొదటి గ్లాసు పూర్తయిన తరువాత తాగటం తగ్గించాడు రెండవ వ్యక్తి. మటన్ తింటూ, గ్లాసుల మీద గ్లాసులు ఖాళీ చేస్తున్నాడు చంద్రప్ప. కైపులో అతడి కళ్ళు ఎరుపెక్కాయి. అతడి శరీరం ఊగిపోతున్నది. అప్పుడు సమయం సరిగ్గా రాత్రి ఒంటిగంట అయింది.

సడన్‌గా రెండవ వ్యక్తి చేతిలో పొడుగాటి కత్తి మెరిసింది. అంత నిషాలోను ప్రమాదాన్ని గుర్తించాడు చంద్రప్ప.

"ఏంటిది?"... భయంతో కంపిస్తూ నిలబడటానికి ప్రయత్నించబోయాడు.

"ఇదా?... భోజనం తరువాత తాంబూలం వేసుకుంటారు గదా!... ఇది నీ మరణ తాంబూలం"... ఆ వ్యక్తి కసిగా చంద్రప్ప కడుపులో బలంగా కత్తిని దించి బయటకు లాగాడు. రక్తం ఉవ్వెత్తున పైకి చిమ్మింది.

"వద్దు... నన్ను చంపొద్దు..." చంద్రప్ప పారిపోవాలని ప్రయత్నించాడు. కానీ అవయవాలు సహకరించటంలేదు. ఆ వ్యక్తి చంద్రప్ప నోరు గట్టిగా నొక్కి, అతడి రొమ్ములో మళ్ళీ బలంగా పొడిచాడు. కొద్ది నిముషాల్లోనే చంద్రప్ప శరీరం అచేతనమయింది. తరువాత ఆ వ్యక్తి ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా శవాన్ని మోసుకుంటూ, జాస్మిన్ మిల్స్ ఎదురుగా ఉన్న వాటర్ పైపు లైను

# వెంటాడిన హత్య

# GHOST STORY

# మహావాది హనుమంతరాయలు

దగ్గరకు తీసుకెళ్ళాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఆ శవాన్ని పైపు లైనులో ప్రవేశపెట్టి, చీకట్లో కలిసిపోయాడు.

● ● ● ● ●

1970 సంవత్సరం మార్చి 27వ తేదీ సాయంత్రం...

ధరవి పోలీస్ స్టేషన్... సబిన్‌స్పెక్టర్ అరుణ్ ఖోటే రిలాక్సింగ్‌గా కూర్చొని ఉన్నాడు. దాదాపు 32 సంవత్సరాల వయసున్న ఒక వ్యక్తి స్టేషన్‌లో అడుగుబెట్ట టం అతడి కంటబడింది. ఇన్‌స్పెక్టర్‌కు అతణ్నెక్కడో చూసినట్లనిపించింది. ఏదో గుర్తుకు తెచ్చుకుంటున్నట్లుగా మిస్సింగ్ పర్సన్స్ ఫైలు అందుకొని అందులో ఒక ఫోటో వంక చూసాడు.

'సందేహం లేదు. ఫోటోలోని వ్యక్తి స్టేషన్‌లో అడుగుబెట్టిన వ్యక్తి ఒక్కరే''... సంతృప్తిగా తలపంకించాడు. ఆ ఫోటో లోని వ్యక్తి పేరు చంద్రప్ప నాయర్. 1969 సెప్టెంబర్ 2వ తేదీ నుండి అతడు కనపడటంలేదని భార్య మాలతి పోలీసులకు కంప్లైన్‌టిచ్చింది.

స్టేషన్‌లోకి వచ్చిన వ్యక్తి సరాసరి ఇన్‌స్పెక్టర్ వద్దకే చేరుకున్నాడు. చిరు నవ్వుతో తన ముందు నిలబడ్డ ఆ వ్యక్తిని చూస్తుంటే, ఇన్‌స్పెక్టర్ కెందుకో కలవరం కలిగింది.

"నీ పేరు చంద్రప్ప కదూ!''... తమాయించుకొని ప్రశ్నించాడు.

"నేను చంద్రప్పనే!... నా కేసు విషయం లో రిపోర్టు ఇవ్వటానికి వచ్చాను...''

"ఏం జరిగిందో చెప్పు... ఇన్నాళ్ళెక్కడికి పోయావు?... ప్రశ్నల వర్షం కురిపించాడు ఇన్‌స్పెక్టర్.

"1969, సెప్టెంబర్ 2వ తేదీన నేను హత్య కావించబడ్డాను. అప్పటి నుండి నా ప్రేతాత్మ గాలిలో సంచరిస్తున్నది. ఈ రోజు, నా హత్య గురించి మీకు రిపోర్టు ఇవ్వటానికి వచ్చాను. దయచేసి నేను చెప్పేది శ్రద్ధగా వినండి''... చంద్రప్ప ఆత్మ తన గతాన్ని చెప్పటం మొదలు పెట్టింది—

"నా పేరు చంద్రప్ప నాయర్. సీతారామ్ మిల్స్‌లో పనిచేస్తుంటేవాడిని. నాకు తాగుడు వ్యసనం ఎక్కువ. సుబ్బయ్య నాయర్ అనే వ్యక్తితో నాకు పరిచయం ఉంది. అతడికి ఒక సారా దుకాణం ఉంది. ఒకరోజతడు నిషాలో ఉన్న నన్ను ఇంటి దగ్గర దించటానికి వచ్చి, నా భార్య మాలతిని చూసి మోజు పడ్డాడు. త్వరలోనే ఇద్దరి మధ్య అక్రమ సంబంధం ఏర్పడింది. ఒక రాత్రి అది నా కంట పడింది. ఆ విషయం గ్రహించిన నా భార్య, తను మళ్ళీ పొరపాటు చెయ్యనని నా కాళ్ళు పట్టుకోవటం తో ఆమెను క్షమించాను. అప్పటి నుండి నాకు, సుబ్బయ్యకు విరోధం ఏర్పడింది. అయితే నా భార్య నాకు వాగ్దానం చేసినప్పటికే, వారిద్దరి మధ్య అక్రమ సంబంధం కొనసాగుతూనే ఉంది. వాళ్ళిద్దరూ లేచిపోవాలని కూడా నిశ్చయించుకున్నారు. వీరి వ్యవహారం త్వరలోనే ఇరుగు పొరుగులకు తెలిసిపోవటంతో, ఆ సంగతి వాళ్ళు నాకు తెలియజేసారు. దాంతో నాకు కోపం ఆగక, నా ఫ్రెండ్సుతో కలిసి, సుబ్బయ్య కొట్టు దగ్గరకు వెళ్ళి అతణ్ణి చావగొట్టాను. కొద్ది రోజుల తరువాత సుబ్బయ్య నన్ను కలిసి, తన



ప్రవర్తనకు క్షమించమని కోరాడు. మళ్ళీ మా ఇద్దరి మధ్య సఖ్యత కుదిరింది.

1969, సెప్టెంబర్ 2వ తేదీ మధ్యాహ్నం సుబ్బయ్య సీతారామ్ మిల్స్‌కు వచ్చి నన్ను డిన్నర్‌కు పిలిచాడు. బాంద్రా స్టేషన్‌లో ఇద్దరం కలుసుకొని అక్కడ నుండి టాక్సీలో 'ధరవి రోడ్'లోని జాస్మిన్ మిల్స్‌కు వెళ్ళాము. అక్కడికి సమీపంలో ఉన్న తన సారా దుకాణంలో నన్ను పూర్తిగా తాగించి కత్తితో పొడిచి చంపేసాడు సుబ్బయ్య. నా శరీరాన్ని జాస్మిన్ మిల్స్ ఎదురుగా ఉన్న పైపు లైనులో పడేసాడు. కుళ్ళిపోతున్న స్థితిలో నా శవం ఇంకా అక్కడే ఉంది. వెంటనే వెతకండి'' ఇన్‌స్పెక్టర్ చూస్తుండగానే చంద్రప్ప ఆత్మ పొగమంచులా కరిగిపోయింది.

అరుణ్ ఖోట్ వెంటనే రంగంలోకి దిగి, జాస్మిన్ మిల్స్ దగ్గర ఉన్న పైపు లైనులో గాలించగా ఒక అస్థిపంజరం వాటర్ టాంకులో దొరికింది/ఫోరెన్సిక్ నిపుణులు అస్థిపంజరం కపాలాన్ని పరీక్షించి అది చంద్రప్పదేనని నిర్ధారించారు. చంద్రప్ప భార్య మాలతి స్టేట్‌మెంటు, ఫోరెన్సిక్ రిపోర్టు, కపాలం ఆధారంగా పోలీసులు 1970, మార్చి 27వ తేదీన సుబ్బయ్యను కస్టడీలోకి తీసుకున్నారు.

వాళ్ళ వత్తిడికి సుబ్బయ్య తన నేరాన్ని ఒప్పుకొని జరిగిందంతా చెప్పాడు. చంద్రప్ప ఆత్మ చెప్పిన కథతో అది సరిగ్గా సరిపోయింది. ఏప్రిల్ 29వ తేదీన సుబ్బయ్యను ఆర్థర్ రోడ్ జైలుకు పంపించారు.

● ● ● ● ●

ఆ రోజు జూలై 5వ తేదీ...

ఆర్థర్ రోడ్ జైల్లో రాత్రి 10.30 సమయం...

''ప్లీజ్ నన్ను చంపొద్దు... నన్నొదిలెయ్! కాపాడండి బాబోయ్!''... అంటూ కేకలు వినిపించాయి. కానిస్టేబుల్స్ పరుగు పరుగున అక్కడికి చేరుకున్నారు. ఒక వ్యక్తి నేలమీద పడి బాధతో దొర్లుతూ కేకలు పెడుతున్నాడు. అతడు సుబ్బయ్య... సెల్‌లోని మిగతా ఖైదీలు భయకంపితులై చూస్తున్నారు./కానిస్టేబుల్స్‌ను చూడగానే సుబ్బయ్య, ''నన్ను కాపాడండి బాబూ!... చంద్రప్ప దయ్యం నన్ను చంపేస్తున్నది''... అంటూ మొరపెట్టుకున్నాడు.

ఎవరో అతడ్ని కొట్టినట్టుగా శరీరం మీద గాయాలు కనిపిస్తున్నాయి. పోలీసులతడ్ని హాస్పిటల్లో చేర్పించారు. డాక్టర్లతో కూడా సుబ్బయ్య, చంద్రప్ప దయ్యం తనను హింసించిందని చెప్పాడు.

జూలై 13వ తేదీన చంద్రప్ప దయ్యం మళ్ళీ సుబ్బయ్య మీద దాడి చేసింది. అతడి వీపు మీద, తల మీద ఇనప రోకలి వంటి ఆయుధంతో గాయపరచినట్టుగా గాయాలు ఏర్పడ్డాయి.

ఈ సంఘటన జరిగిన పది రోజులకు సుబ్బయ్య తన సెల్‌లో చచ్చిపడున్నాడు. అతడి నోట్లోంచి, ముక్కులోంచి రక్తం స్రవిస్తున్నది. అతడి హృదయ చలనం ఆగిపోయి ఉంది.

